


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 181

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 28 నవంబరు 2023

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ





**తిరుమల,కలంకౌంటర్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో టీటీడీ అధికారులు, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఇస్తికఫాల్ తో స్వాగతం పలకగా ప్రధాని ముందుగా ఆలయ ధ్వజ స్థంభానికి మొక్కిన అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపంలో ప్రధానికి వేద పండితులు ఆశీర్వచనం పలకగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి వారికి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్ర పటాన్ని, టీటీడీ క్యాలెండర్, డైరీ 2024 పంచగవ్యాలను అందచేశారు. అంతకు మునుపు స్వామి వారి వద్ద ప్రధాని గారిని శేష వస్త్రంతో ఆలయ ప్రధాన అర్చకులు సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని 140 కోట్ల మంది భారతీయులకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, అభివృద్ధి కలగాలని తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రార్థించానని తమ అనుభూతిని ట్విట్టర్ వేదికగా తెలిపారు.

## వైసీపీలోకి మాచర్ల టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి



**గుంటూరు,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పల్నాడు జిల్లా టీడీపీ సీనియర్ నేత, మాచర్ల టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చలమారెడ్డితో పాటు సీఎం సమక్షంలో టీడీపీ స్థానిక నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, కె.రామచంద్రారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, కె.షణ్ముక్ రెడ్డి, వి.శంకర్ వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## సీఎం ప్రజారోగ్యంతో పాటు పశువుల ఆరోగ్యానికి పెద్ద పీటవేస్తున్నారు







**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** మూగజీవులైన పాడి పశువుల ఆరోగ్యం కోసం ఎంత గానో ఆలోసించి వాటి కొరకు అంబులెన్స్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి కి దక్కుంతుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి డా. తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తుమ్మలావ పశు వైద్యశాలలో రు.35.95 లక్షల రూపాయలతో నిర్మించిన ఏరియా పశు వైద్యశాల నూతన భవనాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్ రామ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యానికి ఎలా పెద్దపీఠ వేసారో, పశువుల ఆరోగ్యానికి పెద్ద పీఠవేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీని జగనన్న కొనసాగిస్తూ ఇంకా మరికొన్ని వ్యాధులను అందులో చేర్చి ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సచివాలయాల పరిధిలో ప్రజల ముంగిటికే వైద్యసేవలను సీయం జగనన్న అందించారన్నారు. ప్రజాఆరోగ్యం కొరకు 104,108 ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజారోగ్యంమే లక్ష్యంగా ప్రతి వ్యాధిని ఆరోగ్య శ్రీలో పెట్టి వారికి ఖరీదైన వైద్యసేవలందించాలనే సీయం ఆశయం అన్నారు. అదేవిధంగా పశువుల ఆరోగ్యం కోసం ఇంతగా ఆలోచించిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఎవరు లేరని అన్నారు. పుశు పోషకులకు చేయూతగా వారి పాడి పశువులకు సైతం అంబులెన్స్ లు పెట్టి వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

## డిసెంబరు 1న శ్రీవారి దర్శనం చేసుకోనున్న చంద్రబాబు



**విజయవాడ, కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్నారు. ఈ క్రమంలో పుణ్యక్షేత్రాలను సందర్శించాలని చంద్రబాబు నిర్ణయించారు. చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 30న తిరుమల వెళ్లనున్నారు. డిసెంబరు 1న శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. అదే రోజు రేణిగుంట నుంచి బయల్దేరి అమరావతి చేరుకుంటారు. చంద్రబాబు డిసెంబరు 2న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోనున్నారు. అనంతరం, సింహాచలం క్షేత్రం, శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు. ఆపై చంద్రబాబు పూర్తిస్థాయిలో రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొననున్నారు.






# వరల్డ్ వీవర్స్ కాన్ఫరెన్స్

● బాలి, ఇండోనేషియా కాన్ఫరెన్స్ కు హాజరుకానున్న ఆగస్ ఇంద్ర ఉదయాన



**విజయవాడ, కలంకౌంటర్ :** ఫిబ్రవరిలో బాలి, ఇండోనేషియాలో జరిగే వరల్డ్ వీవర్స్ కాన్ఫరెన్స్ కు ఇండోనేషియాలో ప్రముఖ సంఘ సేవకులు, గాంధీ ఆశ్రమాల నిర్మాత ఆగస్ ఇంద్ర ఉదయాన హాజరవుతున్నట్లు జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త, బాలి కాన్ఫరెన్స్ నిర్వాహకులు యర్రమాద వెంకన్న నేత తెలిపారు. ఇండోనేషియాలో వీరు మహాత్మా గాంధీ బోధనలను ప్రచారం చేస్తున్నారు. ఇండోనేషియాలో వీరు చేస్తున్న కృషిని గుర్తించి భారత ప్రభుత్వం 2020లో పద్మశ్రీ అవార్డు తో సత్కరించింది. బాలి కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఇటీవల వారితో నేను ఫోనులో మాట్లాడడం జరిగింది. కార్యక్రమం పట్ల పూర్తి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ విజయవంతం కావడానికి పలు సూచనలు చేశారు. అన్ని విధాల సహకరిస్తానని చెప్పాడం శుభసూచకమని యర్రమాద వెంకన్న నేత అన్నారు.

# మెరుగైన సేవలకు అవార్డులు




**కడప,కలంకౌంటర్ :** కడప జిల్లా మైదుకూరు లో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ (తల్లం డిస్కాన్) కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పెటేటి శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లేపూరి కార్యదర్శి గూడుగుంట్ల లక్ష్మయ్య కోశాధికారి శ్రీనివాసుల సేవాకార్యక్రమాలకు గవర్నర్ అవార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమం లో సభ్యులు మాడిశెట్టి నారాయణ, చందు పాల్గొన్నారు.

# అని వేటి మండపం నిర్మాణానికి రూ 27 వేలు వితరణ..



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత శ్రీ శ్రీశ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పున :నిర్మాణం కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సారథ్యంలో పూర్తి చేసుకున్న విషయం భక్తులకు విధితమే. దేవాలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా నూతనంగా నిర్మాణం చేపట్టిన అనివేటి మండప నిర్మాణానికి ( విశ్రాంత ఉపాధ్యాయుడు )అన్నం రాజు చిదంబరం ధర్మపత్ని కృష్ణవేణి, కుమారుడు రూ. 27 వేలను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో స్థానిక వైయస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి, అనివేటి మండపం నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు, దాతలకు ఆ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, సూరం వేణుగోపాల్ రెడ్డి, హరిబాబు తదితరులు ఉన్నారు.

# రూ 3.29 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన శాసన సభ్యులు..



**కందుకూరు,కలంకౌంటర్ :** అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి వరమని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైయస్సార్ సీపీ కార్యాలయంలో కంచర్ల గోపికృష్ణకు రూ 3.29 లక్షల సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం భారీన పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయ నిధి కొండంత అండగా ఉంటుందన్నారు. గోపికృష్ణ మాట్లాడుతూ అనారోగ్యం భారీన పడి వైద్య ఖర్చులు కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. ఈ రోజు మా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి కి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కి ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# చంద్ర కుటుంబానికి రూ.1,62,500 సహాయం

● ఆర్థిక సహాయం అందించిన ఏపీ అమరావతి సచివాలయ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్, లక్ష్మీ ఫ్యామిలీ గ్రూప్ సభ్యులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**మోపిదేవి,కలంకౌంటర్ :** జర్నలిస్టు కళ్లేపల్లి చంద్ర ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన కుటుంబానికి ప్రభుత్వ తోడ్పాటు అందిస్తామని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. చల్లపల్లి వచ్చిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏలూరు ఇంచార్జి డీపీఓ కళ్లేపల్లి చంద్రశేఖర్, గుడివాడ డీ.ఎల్.పీ.ఓ కళ్లేపల్లి కుసుమ కుమారి రూ.లక్ష 62,500లు ఆర్థిక సహాయాన్ని చంద్ర పిల్లలు హేమంత్ హరిణిలకు అందించారు. పాత్రికేయ వృత్తి పట్ల అంకితభావంతో గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందిస్తున్న చంద్ర ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి చెందిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చంద్ర కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అన్నారు. పేదల సమస్యలు ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్లి వాటిని వెలికి తీసి సమస్యల పరిష్కారానికి జర్నలిజం ద్వారా ఎంతగానో ద్వారా కృషి చేసిన చంద్ర మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలుస్తున్న తీరు ఎంతో ఆదర్శనీయమన్నారు. చంద్ర కుటుంబానికి అవనిగడ్డ నియోజకవర్గ పాత్రికేయులు అందిస్తున్న సహకారం ఆదర్శనీయం అన్నారు. తన పిల్లలు ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షతో పనిచేసిన చంద్ర ఆశయం నెరవేరెందుకు వారి పిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత విద్యావంతులు కావాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆకాంక్ష వ్యక్తం చేశారు. చంద్ర కుటుంబానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని ప్రకటించారు. అవకాశం ఉంటే చంద్ర భార్యకు ప్రభుత్వ పరంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగం లభించే ఏర్పాటు కూడా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్డెంట్ గవర్నమెంట్ ప్రెస్ మరియు జనరల్ సెక్రెటరీ నాగవరపు శరత్ చంద్ర, రిటైర్డ్ ఎస్ఐ లంక రవీంద్ర, జేజే బిల్డింగ్ లిఫ్టింగ్ అండ్ షిఫ్టింగ్ కంపెనీ అధినేత కుడేటి సాయి శ్రీనివాస్, పాగోలు రాజేంద్రప్రసాద్, ఎల్ఐసి డిప్యూటీ ఇంజనీర్ (హైదరాబాద్) లక్ష్మీపురం నాంచారయ్య, ఘంటసాల మండల ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కళ్లేపల్లి శ్రీనివాస్, మచిలీపట్నం సీనియర్ ఆడిటర్ రమణ, లక్ష్మీ ఫ్యామిలీ వాట్సాప్ గ్రూప్ పాత్రికేయ ప్రతినిధులు కొండపల్లి శ్రీనివాసరావు, పెనుమూడి శ్రీనివాసరావు, మోపిదేవి రాఘవేంద్రరావు, మోపిదేవి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పిరాటి తులసిరామ్, చల్లపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బెల్లంకొండ హరిప్రసాద్, బళ్లా మధుసూధనరావు, ఆకుల సుధీర్, ఎండీ.ఏ.కే.జిలాని పాల్గొన్నారు.

# మోపిదేవి స్వామి వారి సేవలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు



**మోపిదేవి,కలంకౌంటర్ :** కార్తీకమాసం సందర్భంగా మోపిదేవి ఆలయం భక్తులతో కిటికీటలాడుతుంది. మండల కేంద్రమైన మోపిదేవి గ్రామంలో స్వయంభుగా కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఏపీ జేఏసీ రాష్ట్ర అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. స్వామివారి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి నాగపుట్ట పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు . కార్తీక మాసం పురస్కరించుకుని స్వామివారి దర్శనం కోసం వచ్చిన బొప్పరాజు వెంకటేశ్వర్లను మండల రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బొప్పరాజు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏలూరు డి ఎల్ పి ఓ కళ్లేపల్లి చంద్రశేఖర్, గుడివాడ డిఎల్పిఓ కళ్లేపల్లి కుసుమకుమారి, నాగవరపు శరత్ చంద్ర సూపర్డెంట్ గవర్నమెంట్ ప్రెస్ మరియు జనరల్ సెక్రెటరీ, రిటైర్డ్ ఎస్సై లంక రవీంద్ర, జై జై లిఫ్టింగ్ అధినేత కూడేటి సాయి, పాగోలు రాజేంద్రప్రసాద్, ఎల్ఐసి డిప్యూటీ ఇంజనీర్ హైదరాబాద్ లక్ష్మీపురం నాంచారయ్య, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల మండల ఆఫీస్ కళ్లేపల్లి శ్రీనివాస్, మచిలీపట్నం సీనియర్ ఆడిటర్ రమణ, మోపిదేవి మండల రెవెన్యూ అధికారులు ఆర్ ఐ సునీల్, సీనియర్ అసిస్టెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, వీఆర్వోలు మూర్తి, బొడ్డు శీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మం సన్నిధిలో మధుసూదన రెడ్డి

● బ్రహ్మం సేవలో మాజీ మంత్రి తనయుడు మధుసూదనరెడ్డి





**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పిట్టలవాని పాలెం మండల కేంద్రంలో సోమవారం మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదన రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రెడ్లపాలెం లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకం అయి రాబోవు రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయటానికి ప్రతి ఒక్కరు సహకారించాలి అని కోరారు. తదుపరి గ్రామస్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్న మధుసూదన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోవతోటి విజయ్, రవి రెడ్డి,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పెద్ద బజార్ నందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాన్ని నిర్వహించారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతంలో 25 జంటలు పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. ఆలయ అర్చకులు సీతారామాచార్యులు వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వామి మాట్లాడుతూ కార్తీకమాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం వల్ల శుభం కలుగుతుందని ఆయన అన్నారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వ్రతంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మిస్టర్ ఆంధ్ర పోటీల్లో మెరిసిన ప్రకాశం కళాశాల ఆణిముత్యం సయ్యద్ అలీం




**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈసిఈ విద్యార్థి సయ్యద్ అలీం, కొండల్ని పిండి చేసే కండరాలు, వంకర శరీర సౌష్టవం, ఒకరిని మించి ఒకరి ప్రదర్శనలతో బాడీ బిల్డింగ్గా, మజాకాన అనే రీతిలో జరిగిన మిస్టర్ ఆంధ్ర 27వ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్–2023 లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు. అనకాపల్లి జిల్లా యలమంచి లో పంచముఖి హనుమాన్ ఫిట్ నెస్ జిమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి 150 మంది బాడీ బిల్డర్లు పోటీల్లో పాల్గొని తమ శరీర సౌష్టవాన్ని ప్రదర్శించారు. తమ కళాశాల విద్యార్థి ఈ ఘనత సాధించడంతో కళాశాలలో పండగ వాతావరణం నెలకొందన్నారు రామయ్య. తమ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలను అధిరోహించడం చాలా గర్వంగా ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థులను రాష్ట్రీయ, దేశస్థాయి ఆటల పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించడం ఎప్పటినుంచో ఉన్న ఆనవాయితీ అన్నారు. జబర్దస్త్ లో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఆది కూడా తమ కళాశాల పూర్వ విద్యార్థి అవ్వడం తనకు చాలా సంతోషాన్నిస్తుందన్నారు. అలీం ప్రకాశం కళాశాలలో ఉన్న సమయంలో 2021 సంవత్సరంలో శ్రీకాకుళంలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో ఐదవ స్థానాన్ని, విజయవాడలో మూడవ స్థానాన్ని సాధించడంతో పాటు, అమలాపురంలో జాతీయస్థాయి జూనియర్ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని కళాశాలకు గర్వకారణంగా నిలిచారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ కొనియాడారు. కళాశాలతో పాటు, కందుకూరు పట్టణానికి బాడీ బిల్డింగ్ లో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇలాంటి కళలు యువతలో పోటీ స్ఫూర్తిని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. అలాగే జనవరిలో భువనేశ్వర్ లో జరగబోయే జూనియర్ మిస్టర్ ఇండియా పోటీలో పాల్గొంటున్న అలీం కు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో చదువుతో పాటు వివిధ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొనడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలను అందించిన తన నాన్న సయ్యద్ కరిముళ్ళ కు, కళాశాల మేనేజ్మెంట్ కు మరియు అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలీం. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న అలీం సాధించిన ఘనతను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఆకాంక్షించారు.

# సూర్యలంక తీరంలో పోటెత్తిన భక్తులు

● 50 వేల మందికి పైగా ప్రసాద వితరణ..

● విశ్వ భగవంతుడికి వేగేశన ప్రసాద సేవ..

● భక్తకోటి ఆనందంతో పులకరింపు..

● ఆ శివుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలి వేగేశన నరేంద్ర వర్మ ● బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్..





**బాపట్ల,కలంకౌంటర్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యలంక తీరంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదములను బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు కలసి సుమారు 50వేల మంది భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆ పరమశివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు తీరంలో దేవుడి సేవ చేస్తున్న తర్వాత అల్పాహారం అందించటం ఆనందంగా ఉందన్నారు, ప్రజలకు చేసే సేవ పరమశివుడికి చేసే సేవగా భావిస్తున్నానని అందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు ప్రతి సంవత్సరం భక్తుల కోసం నా వంతు కృషి తప్పకుండా చేస్తానన్నారు రాబోయే రోజుల్లో భగవంతుని ఆజ్ఞ, ప్రజల ఆశీస్సులతో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కనిగిరి రోడ్ లో ఉన్న "శ్రీ అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు కందుకూరు వాస్తవ్యులు తల్లపనేని.వెంకట రమేష్ ధప?లిహారితలి " , వారి పాప " తల్లపనేని . సాయి వెంకట లక్ష్మ ఆధ్య" అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ?. 101,116/- విరాళము అందించినారు. ఈకార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు K.s.వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ నల్లబోతుల.మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



**ఒంగోలు, కలంకౌంటర్ :** పామూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన మహా కుంభాభిషేక కార్యక్రమం శత చండీ యాగం అంగరంగ వైభవంగా చూడ కన్నుల పండుగగా మూడు రోజులు పాటు జరిగినది. ఈ మహా కుంభాభిషేకంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాఘవరావుకి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం, శేషవస్త్రాన్ని అందజేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు రాఘవరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, యాదాల సాయికిరణ్ మస్తాన్రావు సేగు కృష్ణయ్య విశ్వనాథుని సత్యనారాయణ గారు దర్శి సత్యనారాయణ,మంచిగంటి సుబ్బారావు,గోస్ట్ రామారావు,మునగనూరి సుబ్బారావు,పందిటి చందు టీం దేవస్థాన కమిటీ వారు పాల్గొనడం జరిగింది

# ఐదేళ్ల పాలనలో దళితులను మోసం చేసిన చంద్రబాబు



- సుమారు రూ. 420 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

**విజయవాడ,కలంకౌంటర్ :** ఏపీ చరిత్రలో నూతన శకం నెలకొందని, సామాజిక సమతుల్యత విరాజిల్లుతుందనడానికి నిదర్శనమే ఈ అంబేద్కర్ విగ్రహం అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. స్వరాజ్యమైదానంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను సోమవారం మంత్రులు మేరుగ నాగార్జున, కొట్టు సత్యనారాయణ. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మీడియాతో మాట్లాడుతూ సుమారు రూ. 420 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని దేశంలోనే ఒక చారిత్రక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ భావించారు. త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. త్వరలోనే సీఎం చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవమవుతుందని మంత్రి మేరుగ తెలిపారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించడానికి చంద్రబాబు, లోకేష్‌కు అర్హత లేదు. లోకేష్ ఎక్కడైనా ఎమ్మెల్యేగా చేశాడా అని మంత్రి మేరుగ నాగార్జున ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎస్సీ కులంలో ఎవరూ పుట్టకూడదంటే లోకేష్ ఎందుకు మాట్లాడలేదు?. అంబేద్కర్ విగ్రహం ముళ్లపొదల్లో పెట్టాలని చంద్రబాబు చూశారు . దళితులను అవమానించాడు.. దాడులు చేయించాడు. చంద్రబాబుకు, జగన్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించడానికి చంద్రబాబు కుటుంబానికి అర్హత లేదు. ఐదేళ్ల పాలనలో దళితులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని మంత్రి మేరుగ దుయ్యబట్టారు. బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక సమతుల్యత, విప్లవాల ఆశయాల స్ఫూర్తితో 70 ఎకరాల విశాల ప్రాంతంలో రూ. 400 కోట్లతో బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం చారిత్రాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. చివరి దశలో ఉన్న పనులను సత్వరం పూర్తిచేసి ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. డా. అంబేద్కర్ తన జీవితంలో స్పృశించిన అంశాలను, ఒడుదొడుకులను, కీలక ఘట్టాలను తెలియజెప్పేలా గొప్ప ప్రాంతంగా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు విలువైన సలహాలు సూచనలు ఇస్తున్నారని, ఆయన మార్గనిర్దేశనం మేరకు పనులను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్, కమిషనర్ ప్రత్యేక చొరవ, కృషితో ప్రాంగణం ఉన్నతంగా రూపుదిద్దుకుంటున్నట్లు మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు.

# స్కూల్ యాజమాన్యాలు దృష్టి పెట్టాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తరగతులు పూర్తయిన తర్వాత పాఠశాలల విద్యార్థులు ఒక్కసారిగా రోడ్లపైకి గుంపుగా రావడంతో రహదారులు పై అనేక సమస్యలు ఉత్పనమవుతున్నాయని నివారణ చర్యల కొరకు కృష్ణాజిల్లా కలెక్టర్ రాజా బాబుకి, కృష్ణా జిల్లా బీ. సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం స్పందన కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ తరగతులు పూర్తయిన వెంటనే విద్యార్థులు రోడ్లపై రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతొందన్నారు. దీనివలన అత్యవసర పరిస్థితిలో రోగిని తీసుకువెళుతున్న అంబులెన్స్ లు సైతం నిలిచిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా రోగి ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదన్నారు. అంతేకాకుండా రద్దీగా ఉంటున్న రోడ్లపైకి విద్యార్థులు గుంపులుగా రావడం వల్ల వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన చెందారు. కాబట్టి సంబంధిత సమస్యల నివారణకు పాఠశాలల యాజమాన్యాలు తగు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, నిక్కు రాధా కృష్ణ, జన్ను గోవింద, ఎన్.కిరణ్, చేబోయిన కోటయ్య, సి. హెచ్.రాముడు. ఎం. పవన్ కుమార్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# జనసంద్రం లో సూర్యలంక తీరం.. అన్ని ఏర్పాట్లు చేసాం మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి..







**బాపట్ల,కలంకౌంటర్ :** సూర్యలంక తీరంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర గర్భ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మసం సందర్భంగా సూర్యలంక తీరంలో సముద్ర స్నానానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తారని అందుకు తగిన విధంగా కలెక్టర్ రంజిత్ భాషా ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కోకుండా మహిళలు బట్టలు మార్చుకోవటానికి తగిన ఏర్పాట్లు చేసామని, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం ఏర్పాటు చేశామని మన ప్రాంతం లో సూర్యలంక తీరం ఉండటం మన అదృష్టమని లక్షలాది మంది భక్తులు దూర ప్రాంతాల నుండి విరివిగా ఇక్కడకు వస్తారని అన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సహస్రదీపాలంకరణ..



బాపట్ల,**కలంకౌంటర్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం రాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్రదీపాలంకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలు మణికంఠ డ్రైఫ్రూట్స్ ప్రొప్రైటర్ పల్ల పోతూ అయ్యప్ప దిలీప్ ధర్మపత్ని యామిని. సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ కొత్త మాసు సత్యనారాయణ, కార్యదర్శి కోళ్ళపూడి సురేష్, సహాయ కార్యదర్శి యెండూరి రమేష్ కుమార్, ట్రెజరర్ కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా, కార్యవర్గ సభ్యులు మామిడి రమేష్, శిఖకొల్లి సాంబశివరావు, కోళ్ళపూడి రాంప్రసాద్, బుల్లిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తాం..



**మధిర,కలంకౌంటర్ :** రైతన్నలు సంతోషంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కారు గుర్తుపై ఓటు వేసి నాకు ఒక అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. సోమవారం మధిర మున్సిపాలిటీలోని నాలుగవ వార్డు ఇల్లెందుల పాడు గ్రామంలో మున్సిపల్ చైర్మన్ మండితోక లతా జయాకర్ తో కలిసి ఆయన గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు సంతోషంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు.అలానే ఎన్నికల తరువాత ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కెసిఆర్ మళ్లీ గెలవాలన్నారు అందుకు ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటేసి ఆయనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

**ఒంగోలు, కలంకౌంటర్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా భైరవకోనలో మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు నగరేశ్వరుని, కాలభైరవుడిని, త్రిముఖ దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గురు సదన్ లో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనేరును సందర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా కేశవ తదితరులు పాల్గొన్నారు.

# వైభవం గా జ్వాలా తోరణం

**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జ్వాలా తోరణం కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు.







# శికినం కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరని లోటు..





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కోస్తా జాతీయ రహదారి ఏర్పాటు కోసం విజయకృష్ణ జన జాగృతి సంస్థ కన్వీనర్ కాళిదాసు కృషి మరువలేనిదని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. సిఖినం కాళిదాసు ప్రథమ వర్ధంతి స్థానిక ఈడేపల్లి ప్రభుత్వ మరియు వికలాంగులు శరణాలయంలో కాళిదాసు కుటుంబ సభ్యులు స్నేహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోస్తా జాతీయ రహదారి ఏర్పాటు కోసం, పింగళి వెంకయ్య గారి పేరున పోస్టల్ స్టాంప్ విడుదల చేయడంలో, మచిలీపట్నంలో ప్రధాన పోస్టల్ కార్యాలయం నిర్మాణంలోనూ, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా లక్ష సంతకాలు సేకరించి రాష్ట్రపతికి అందజేయడంలో ఎనలేని కృషి చేసిన కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరని లోటని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసే కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరనీ లోటు అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం గజేంద్ర రావు అన్నారు. కాళిదాసు తన జీవితకాలంలో అనేక ప్రజా సమస్యలపై స్పందించడం ప్రభుత్వ పరీక్షలకు మచిలీపట్నంలో కేంద్రం ఏర్పాటు కూడా ఆయన కృషి చేసి విజయవంతం అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా కాళిదాసు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శికినం భాస్కర్, సికనం శ్రీనాథ్ సికినం శిరీష, తెలుగు చలనచిత్ర గేయ రచయిత గోసాల రాంబాబు, వేములపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పూజ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దిని సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం (గాంధీ బొమ్మ శివాలయం)లో అమ్మవారికి విశేష పౌర్ణమి పూజ అనంతరం విశ్వేశ్వర స్వామి వారికి జ్వాలాతోరణం మహోత్సవ నిర్వహించారు.

# జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్

- టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టాలు తీరుస్తా
- తాటిపాక సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్









**అంబేద్కర్ కోనసీమ జిల్లా,కలంకౌంటర్ :** వ్యవస్థలను మేనేజ్ చేసి టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తనపైనా సీఐడీ అధికారులు కేసులు పెట్టారని, ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు. ఏ తప్పూ చేయనందునే మళ్లీ ఇక్కడ నిలబడ్డానని చెప్పారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాకలో ఆయన మాట్లాడారు. "స్కిల్ కేసులో ఒక్క ఆధారమైనా చూపించారా? మా పార్టీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని నిరూపించగలరా? నాపై ఆరు కేసులు పెట్టారు. అయినా వెనక్కి తగ్గం. మంత్రులకు చెబుతున్నా. మీకు కౌంట్‌డౌన్ మొదలైంది. నాడు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వస్తుంటే ఎలా అడ్డుకున్నారో చూశాం. మాపై ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి. మేం కూడా మీలాగే చేస్తే వైకాపా నేతలంతా జైలులోనే ఉంటారు. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నేను తీసుకుంటా. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆయనకు అండగా నిలిచారు. ఆయన్ను జైలుకు పంపితే నా పాదయాత్ర ఆగుతుందని వైసీపీ నేతలు అనుకున్నారు.

**మూడు నెలల్లో పిచ్చాసుపత్రికి ప్యాకప్ :** జగన్‌కు ఎక్స్ పైరీ డేట్ ఫిక్స్ అయ్యిందని, మూడు నెలల్లో జగన్ పిచ్చాసుపత్రికి ప్యాకప్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సోమవారం రాజోలు నియోజకవర్గం పొదలాడలో 210వ రోజు పాదయాత్రను యువనేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు క్షమించాలన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నానని, టీడీపీ – జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి వంద కిలో మీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చానన్నారు. వైసీపీ నాయకుల అవినీతిని భయటపెట్టానని, ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న దోపిడీ బయటపెట్టానని చెప్పారు. పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుంచే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్‌లు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదని ముందే చెప్పా. సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర అని యువనేత హెచ్చరించారు.

**చంద్రబాబును చూస్తే భయం :** ఎన్నో చేసి చివరకు చంద్రబాబును అరెస్ట్ చేసి యువగళం పాదయాత్రను జగన్ ఆపారని మండిపడ్డారు. చంద్రబాబును, సొంత అమ్మని, చెల్లిని చూసినా జగన్‌కు భయమే అని వ్యాఖ్యలు చేశారు. చంద్ర బాబుపై అనేక కేసులు పెట్టారని మండిపడ్డారు. పార్టీ అకౌంట్‌లోకి రూ.27 కోట్లు వచ్చాయంటున్నారని, అరేయ్ ఫూల్స్ అవి తమ కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుము అంటూ విరుచుకుపడ్డారు. 53 రోజులు చంద్రబాబును జైల్లో బంధించారన్నారు. ఒక్క రూపాయి అవినీతి జరిగినట్టు రుజువు చెయ్యగలిగారా?అని ప్రశ్నించారు. హైకోర్టులో నిజం గెలిచిందన్నారు. తనపై కూడా అనేక కేసులు పెట్టారని, సీఐడీ విచారణకు పిలిచారని అన్నారు. తప్పు చేస్తే చంద్రబాబే తనను వదిలిపెట్టరన్నారు.

**ఉడత ఊపులకు తాము భయపడలేదు :** ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నా భార్య బ్రాహ్మణిపై కూడా కేసులు పెడతాం. అరెస్ట్ చేస్తామని మంత్రులు మాట్లాడారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత తనదని హెచ్చరించారు. సైకో బెదిరింపులకు, ఉడత ఊపులకు తాము భయపడలేదని స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నామన్నారు. ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరోపక్క పవన్ కళ్యాణ్ వారాహి యాత్రతో సైకో భయంతో వణికిపోయారన్నారు. ఈ మూడు కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 రోజుల పాటు ప్రజా పోరాటం జరిగిందని, చంద్రబాబు గొప్పతనం ప్రపంచం అంతా తెలిసిందన్నారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మాఫియా డాన్‌గా మారిన పిచ్చోడు మూడు నెలల్లో పర్మినెంట్‌గా జైలుకి పోవడం ఖాయమన్నారు. అవినీతికి పాల్పడిన టోటల్ వైసీపీ ఇన్ జైల్. జైలర్ ఎవరో తెలుసా..చంద్రబాబు..మీ తాట తీస్తారు. ఇది ఖాయం రాసిపెట్టుకోండని హెచ్చరించారు. మూడు నెలలు ఓపిక పట్టాలని టీడీపీ కార్యకర్తలను వేధించిన వైసీపీ వారికి వడ్డీతో సహా చెల్లిస్తా అని లోకేష్ స్పష్టం చేశారు.

# కనకదుర్గమ్మ ఆలయం నుంచి గిరి ప్రదక్షిణ



**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం లోక కళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కోసం, ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించి, కొబ్బరి కాయ కొట్టి గిరిప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసులు, బచ్చు మాధవీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజినీర్ కె వి ఎస్ కోటేశ్వర రావు, లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి పి.చంద్ర శేఖర్, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్దలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి.

# అణగారిన వర్గాల అండగా జనసేన ఉంటుంది

- బీసీ, యస్సి , ఎస్టీ , ముస్లిం గౌరవ సభలో నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్





**గుంటూరు,కలంకౌంటర్ :** పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. 11 వ డివిజన్ పరిధిలోని జాకీర్ హుస్సేన్ నగర్లో సోమవారం బీసీ , యస్సి , ఎస్టీ , ముస్లిం గౌరవ సభ జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఆషా ఆధ్వర్యంలో సుమారు ఐదు వందల మంది ముస్లిం , మైనారిటీలు, దళితులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ పేదల పక్షపాతినని తనను తాను చెప్పుకునే జగన్ రెడ్డి తన పాలనలో మాత్రం అట్టడుగువర్గాల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలకు జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని మండిపడ్డారు. షాదీ తోఫా , రంజాన్ తోఫా నిలిపివేయటమే కాకుండా ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్యను సైతం దూరం చేశాడని విమర్శించారు. ఇక దళితులకు జగన్ రెడ్డి చేసిన ద్రోహం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే మరొకరు చేయలేదని ధ్వజమెత్తారు. దళితుల సమగ్ర అభ్యున్నతి కోసం అమలవుతున్న సుమారు 27 సంక్షేమ పథకాలను ఆపేసిన దళిత ద్రోహి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా పేదలను ఓటు బ్యాంకు గానే అన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని ఇటువంటి రాజకీయాలకు జనసేన దూరమన్నారు. జనసేన సిద్ధాంతాల పట్ల , పవన్ కల్యాణ్ భావజాలం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రతీ ఒక్కరినీ జనసేన కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నామని నేరేళ్ళ సురేష్ అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ ఇన్నాళ్లు అధికారానికి దూరంగా ఉన్న బహుజనులను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయటమే పవన్ కల్యాణ్ ప్రధాన లక్ష్యమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై , బీసీలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ఉపాధ్యక్షుడు కొండూరి కిషోర్ మాట్లాడారు.ఈ . కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గుంద్రెడ్డి అనిల్ , రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావు , నగర ఉపాధ్యక్షుడు చింతా రాజు, కొండూరు కిషోర్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు యడ్ల నాగ మల్లేశ్వరరావు ,ఆనంద్ సాగర్, నగర కార్యదర్శులు, పావులూరి కోటేశ్వరావు, కార్తిక్, అయుబ్ ఖాన్ , భాష ,రెల్లి యువ నేత సోమి ఉదయ్, కరీముల్లా , మహంకాళి శ్రీనివాసరావు , నవీన్ , రోశయ్య , దుర్గాప్రసాద్ , రజాక్ , గోపి , జనసైనికులు పెద్దఎత్తున వీరమహిళలు పాల్గొన్నారు.

# కార్యక్రమంలో పాల్గొన్న వేగేసిన నరేంద్ర వర్మ

- బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యం



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట – నా బాట,బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు పిట్లవానిపాలెం మండలం లోని మంతెనవారిపాలెం గ్రామంలో నిర్వహించారు. అక్కడి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించారు. మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసి కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్ గ్యారంటీ సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ... నేను కూడా ఇదే పిట్లవానిపాలెం మండలంలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి స్వయం కృషితో పరిశ్రమలు స్థాపించి వేలమంది కి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నాను అన్నారు. ఆ దేవుడు నాకు ఇచ్చిన దానిలో ప్రజలకు సేవ చేస్తూ వేగేశన ఫౌండేషన్ ద్వారా మంచినీటి సరఫరా, అనేక సామజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నాను అన్నారు. ప్రతి ఆడపడుచును నా అక్క చెల్లెమ్మలుగా భావించి చీర, పసుపు కుంకుమ ఇచ్చి ఆశీర్వచనాలు అందుకొంటున్నాను అన్నారు.నన్ను మీ కుటుంబ సభ్యుడిలా భావించి ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మహా శక్తి, యువగళం, పూర్ టూ రిచ్ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తాం అని చెప్పారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు మండల అభివృద్ధికి అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సప్తగిరి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన శిద్దా రాఘవరావు

**ఒంగోలు,కలంకౌంటర్ :** ఒంగోలు సమీపంలోని చేరువుకొమ్ము పాలెంలో సప్త గిరి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు .ఈ సందర్భంగా శిద్దా రాఘవ రావు మాట్లాడుతూ సప్తగిరి నూతన వాటర్ ప్లాంట్ దినదినాభి వృద్ధి చెంది వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు .అనంతరం సప్తగిరి వాటర్ ప్లాంట్ యజమాని మద్దాలి సురేష్ కుమార్ శిద్దా రాఘవరావు ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు జలదంకి కృష్ణారావు,ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



# మరుపిళ్ళచిట్టి జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక చిట్టినగర్ సెంటర్ లో గల చిట్టి గారి పార్క్ లో మరుపిళ్ళ చిట్టి విగ్రహం వద్ద శ్రీ నగరాల సంఘం అధ్వర్యంలో చిట్టి 126 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని చిట్టి విగ్రహంకి పూలమాల వేసి పిల్లలకు బిస్కెట్స్ ప్యాకెట్ లు పంపిణీ చేశారు అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గా పని చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం న్నారు.మరిపిళ్ళ చిట్టి స్వతంత్ర పోరాటంలో కూడా పాల్గొన్నారు. మంచి అశయాలను ముందుకు తీసుకెళ్లారన్నారు.కొద్ది రోజులలోనే మరుపిళ్ళ చిట్టి కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నరేంద్ర,దుర్గ గుడి మాజీ చెర్మెన్ పైల సోమినాయుడు,ఎన్ వి రావు,నగర కార్పొరేషన్ డైరెక్టర్లు శిరం వెంకట్రావు,మజ్జి శ్రీదేవి శ్రీనివాస్,నాగోతి శ్రీనివాసరావు,కొరగంజీ భాను,భాస్కర రావు,పిళ్ళా రవి,జగ్గు,బాయన శేఖర్ బాబు తదితర నగరాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

Machilipatnam vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా...
దీపావళి... సంక్రాంతి... క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు
స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com